క్లుప్తంగా

నేడు విద్యుత్ సబ్ స్టేషన్‌లో ప్రజావాణి

దేవరుప్పుల : మండల కేంద్రంతోపాటు సింగరాజుపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌లో నేడు (సోమవారం) ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు ఏఈ సుధాకర్ తెలిపారు. ఆయా సబ్‌స్టేషన్ల పరిధి రైతులు, గృహ, వ్యాపార విద్యుత్ వినియోగదారులు సమస్యలపై దరఖాస్తులు ఇస్తే పరిష్కారానికి చర్యలు చేపడుతామన్నారు.

వైద్యానికి ఎన్‌ఆర్‌ఐ చేయూత



జఫర్‌గఢ్ : మండలంలోని తిమ్మంపేటకు చెందిన కుంబోజి మహేష్‌-అలేఖ్య దంపతుల కుమారుడు మాధవన్ వైద్యానికి అదే గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ చాడ వినయ్‌కుమార్‌రెడ్డి ఆదివారం రూ.లక్ష నగదు అందించారు. ఈ సందర్భంగా దాత వినయ్‌కుమార్‌రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇల్లందుల బేబిశ్రీనివాస్, రాంరెడ్డి, రాగోత్తంరెడ్డి, వీణ, మల్లేషం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటు



జనగామ రూరల్ : పట్టణానికి చెందిన పగిడిపల్లి శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటని ప్రజా ఉద్యమాల్లో కీలకంగా పని చేశారని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఇళ్ల స్థలాల పోరాట కమిటీ సభ్యుడు శ్రీనివాస్ ఆదివారం ఆకస్మికంగా మృతి చెందగా ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇందిరమ్మ ఇళ్ల సాధనలో కీలకంగా ఉన్నారని ఆయన మృతి బాధాకరమన్నారు. జోగు ప్రకాశ్, బూడిద గోపి, కళ్యాణం లింగం, కళ్యాణి, అండాలు, సత్యం, బాలనారాయణ, చంద్రమౌళి, భానుచందర్ ఉన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేను కలిసిన కృష్ణ



రఘునాథపల్లి : మండలంలోని కోమళ్లకు చెందిన టీపీసీసీ రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. హనుమకొండలోని కడియం నివాసంలో ఎంపీ కావ్యకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

బియ్యం అందజేత



బచ్చన్నపేట : మండలంలోని పోచన్నపేటకు బండ భిక్షపతి మృతి చెందగా, బాధిత కుటుంబానికి అదే గ్రామానికి చెందిన మల్లికార్జున యూత్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం 50 కిలోల బియ్యం అందించారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి

రఘునాథపల్లి : మహిళలు స్వశక్తితో ఎదగాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమె శిఖోర ఉమెన్స్ బ్యూటీ పార్లర్‌ను ప్రారంభించి మాట్లాడారు. పెరుగుతున్న సాంకేతికతను అవలంబించుకుంటే వ్యాపారంలో ఆర్థికంగా రాణిస్తారన్నారు. బ్యూటీపార్లర్‌ను ఏర్పాటు చేసిన సుహాసినిని ఇందిర అభినందించారు.

ఐక్యతతోనే దళితుల సమస్యలు పరిష్కారం

తొర్రూరు: ఐక్యతతోనే దళిత సామాజికవర్గ సమస్యలు పరిష్కారమవుతాయని దళితరత్న గుండాల నర్సయ్య అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో సోమారపు వంశీయుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ కోఆర్డినేటర్ సోమారపు వీరస్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నర్సయ్య మాట్లాడారు. దళితులు అన్నిరంగాల్లో రాణించేందుకు కృషి చేయాలన్నారు. అంబేడ్కర్ అందించిన రిజర్వేషన్ ఫలాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలు మరవవద్దని, సోమారపు వంశీయుల ఆత్మీయ సమ్మేళనం ఐక్యతకు నిదర్శనమన్నారు. బావితరాల అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ సోమారపు వెంకన్న, దళితరత్న సోమారపు ఐలయ్య, ప్రతినిధులు యాకమ్మ, మదార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



కొడకండ్ల : సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న సురేష్‌నాయక్



బచ్చన్నపేట: సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



హర్షం వ్యక్తం చేస్తున్న మహిళా నాయకులు

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

దేవరుప్పుల : రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జనగామ–సూర్యాపేట చౌరస్తాలో రూ. 2 లక్షల రుణమాఫీ కోసం కేబినెట్ ఆమోదం తెలపడంతో హర్షం వ్యక్తం చేస్తూ సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఇలాంటి క్రమంలో కాంగ్రెస్ ప్రజాపాలన కోసం నీరాజనం పలికిన రైతులకు ఇచ్చిన హామీని అమలు చేస్తున్న మంత్రి మండలితో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి, బీసీ, ఎస్సీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గణేష్, నాగరాజు, సజ్జన్ నాయక్, నాయకులు ఓడపల్లి రవీందర్, ఉప్పలయ్య, మహేష్, ఈదునూరి రామచంద్రారెడ్డి, బోనగిరి యాకస్వామి, పాండు, రాంచంద్రు నాయక్, చంద్రమౌళి, రవి, నర్సయ్య, వెంకన్న, రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీపై హర్షం : ఎమ్మెల్యే

పాలకుర్తి టౌన్ : ఏక కాలంలో రూ.2 లక్షలు రుణమాఫీ చేయడం పట్ల రైతులు సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం పాలకుర్తి రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, రాష్ట్ర నాయకుడు గంగు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే రైతుల సంక్షేమం సాధ్యమని, రుణమాఫీతో రైతులంతా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని, ఇచ్చిన హామీలను నేరవేరుస్తూ త్వరలోనే అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందించనుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



నర్మెట: సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బచ్చన్నపేట : మండలంలోని చౌరస్తాలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట తప్పని నాయకుడని రాష్ట్ర ప్రజల సంక్షేమానికి మరిన్ని పథకాలను అమలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, నాయకులు విద్యానాథ్, కావ్యశ్రీ, కవిత, వేణువందన బాలమణి, పిన్నింటి నారాయణరెడ్డి, నరేష్, మహిపాల్‌రెడ్డి, బాలకిషన్‌గౌడ్ పాల్గొన్నారు.

రుణమాఫీ హర్షణీయం: డీసీసీ ఉపాధ్యక్షురాలు కావ్యశ్రీరెడ్డి

రాష్ట్రంలోని రైతులకు ఏక కాలంలో రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని డీసీసీ ఉపాధ్యక్షురాలు పిన్ని కావ్యశ్రీరెడ్డి అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, మాజీ సర్పంచ్ నల్లగోని కవిత, , వేణు, వందన తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి: సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

నర్మెట : కాంగ్రెస్ పాలనలోనే అన్నిరంగాల్లో అభివృద్ధి సాధ్యమని డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెవుల పరశురాములు అన్నారు. ఏక కాలంలో రూ. 2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన ఎన్నికల హామీని సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తామని ప్రకటించడంతో మండలకేంద్రంలో పార్టీ శ్రేణులు ఆదివారం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలోనే బడుగు బలహీన వర్గాలు, రైతులు అభివృద్ధి చెందారని ఇందిరమ్మ పాలన దేశ చరిత్రనే మార్చిందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, గొల్లపల్లి కుమారస్వామి, బాలచందర్, ఫరీదుల యాదయ్య, ప్రజ్ఞాపురం శ్రీధర్, భూక్య జయరాం, బుర్రా రాజు గౌడ్, అంజయ్య, భూపతిరెడ్డి, మహేష్, రాజేష్, బాలనర్సు, రాజశేఖర్, అశోక్, సరాబు మధు, బూస అంజయ్య, రామకృష్ణ , ప్రభుదాస్, రవి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



తరిగొప్పులలో..



దేవరుప్పులలో..

తరిగొప్పుల : రైతు రుణ మాఫీ చేస్తామని కేబినేట్‌లో తీర్మానించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా ఏకకాలంలో రూ.2 లక్షల పంట రుణం మాఫీ చేయడం నిబద్ధతకు నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి, మంద చంద్రయ్య, లక్ష్మీనారాయణ, గోరంతల వీరన్న, దామెర లూకా, శివకుమార్, శెట్టె సదయ్య,దామెర జోసఫ్, కిష్టయ్య, సిద్దులు, కత్తుల సాయిరెడ్డి, మదాసు భిక్షపతి, అరుణ్‌రెడ్డి, గడెపాక శ్రీనివాస్, జొన్నగోని శ్రీనివాస్, రమేష్, పోషయ్య, భీమా నాయక్, నాం శ్రీనివాస్, మైఖేల్, దాసు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో పోలీసుల తనిఖీ



తనిఖీ చేస్తున్న ఏఎస్సై రాజమౌళి

స్టేషన్‌ఘన్‌పూర్ : స్థానిక బస్టాండ్‌లో ఆదివారం ఏఎస్సై రాజమౌళి ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసీపీ భీంశర్మ, సీఐ రాజు, ఎస్సై నాగరాజు ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఇటీవల దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ఘన్‌పూర్ రైల్వేస్టేషన్‌లో, బస్టాండ్‌లో తనిఖీలు చేసినట్లు చెప్పారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, అపరిచితులు కనిపిస్తే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలన్నారు. తనిఖీల్లో కానిస్టేబుళ్లు దేవేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

బచ్చన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతుల పంట రుణాలను మాఫీ చేస్తే రాజీనామా చేస్తానని ఎమ్మెల్యే హరీష్‌రావు సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారని ఇక రాజీనామా చేయడానికి ఆయన సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని గ్యారంటీలను దశల వారిగా అమలు చేస్తున్నారని అన్నారు.

నేటినుంచి పలకల పంపిణీ

తొర్రూరు: అక్షరాభ్యాసంలో భాగంగా నేటినుంచి ఈ నెల 30వ తేదీ వరకు ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా పలకలు పంపిణీ చేయనున్నట్లు వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ తక్కెళ్లపల్లి రవీంద్ర తెలిపారు. బాసరలో పూజ చేసిన పలకలు, ప్రసాదాలను వెయ్యి ప్రాథమిక పాఠశాలలకు అందిస్తామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు యాదాద్రి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు పలకలు అందిస్తామన్నారు. అక్షరాభ్యాసం చేయించాలనుకునే ఉపాధ్యాయులు తొర్రూరులోని నితిన్ భవన్‌లో పలకలు తీసుకోవాలని తెలిపారు. వివరాలకు 91771 48158 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

అందరికీ అందుబాటులో ఉంటా

● ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి/పాలకుర్తి టౌన్ : నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అందరికీ అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామాల్లో ఉన్న ప్రజలు తమ సమస్యలు విన్నవించుకున్నారు. వారి సమస్యలు పరిష్కరిస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి, గంగు కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరిష్, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య, ఆంజనేయులుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

'దళితులకు దక్కని స్థానిక రిజర్వేషన్'

దేవరుప్పుల : స్థానిక సంస్థల్లో ఆరు దశాబ్దాలుగా దళితులకు రిజర్వేషన్ దక్కడం లేదని కోలుకొండ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. క్యాంపు కార్యాలయంలో సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ 1960లో కోలుకొండ గ్రామం ఆవిర్భావం నుంచి పంచాయతీ సర్పంచ్ పదవికి ఎస్సీ రిజర్వేషన్ స్థానాన్ని కల్పించకుండా రాజకీయ పరంగా తీవ్ర అన్యాయం జరిగిందని వాపోయారు.గ్రామంలో రెండో అతిపెద్ద జనాభా కలిగిన మాదిగలకు రిజర్వేషన్ కల్పించకుండా చిక్కులు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో గనుపాక ప్రదీప్, నాగరాజు,నవీన్, రమేష్, ప్రశాంత్, మాచర్ల భాస్కర్, సురేష్, ప్రవీణ్, గొంగ్లళ్ల బాషా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

దండోరా వారోత్సవాలను జయప్రదం చేయాలి

జనగామ రూరల్ : మాదిగ ఉపకులాల దండోరా వారోత్సవాలను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి ప్రభాకర్ అన్నారు. ఆదివారం దండోరా వారోత్సవ కరపత్రాలను చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న నాయకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ ఆదేశాల మేరకు జూలై 7వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో దండోరా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ వారోత్సవాలకు మాదిగలు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ మేడ స్వామి, చంద్రయ్య, యాకన్న, సురేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

బచ్చన్నపేట : మండలంలోని పోచన్నపేటకు నర్సింగ చంద్రయ్య మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబానికి సామాజిక సేవాకర్త పోతుల రాములు యాదవ్ ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బుడిగ రామచంద్రం, కొక్కలకొండ బాబు, లింగయ్య, నర్సింహులు, సత్యనారాయణ, బాలయ్య, ఎల్లేష్, అనిల్, అయిలయ్య పలువురు పాల్గొన్నారు.

కొన్నె గ్రామంలో..

మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన మేడోజు చంద్రయ్య మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు జంగిడి విద్యానాథ్ రూ. 5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. వంచ వెంకట్ రెడ్డి, నర్సయ్య, మహాత్మా చారి, గుత్తి సిద్దిరాములు, ఇస్తారి, నర్సింహ్మారెడ్డి పలువురు పాల్గొన్నారు.

పరామర్శ

దేవరుప్పుల : మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చింత సాయిలు ఇటీవల మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు పరామర్శించి సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఓడపల్లి రవీందర్, యాకస్వామి, వెంకన్న, గణేష్, నాగరాజు, రాజేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కోలుకొండకు చెందిన బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు సోంమల్లయ్య అనారోగ్యానికి గురికాగా ఆ పార్టీ జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ ఆదివారం పరామర్శించారు.



బచ్చన్నపేట : నగదు అందజేస్తున్న రాములు

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : మండల కేంద్రానికి చెందిన పేర్ని రేణుక ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా బాధిత కుటుంబ సభ్యులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర పరామర్శించారు. ఆదివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమె రేణుక చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, కోళ్ల రవిగౌడ్, ఎంపీటీసీ ఉషారవి, గోపాల్ తదితరులు ఉన్నారు.

డీలక్స్ బస్ సర్వీసులు ప్రారంభం



డీలక్స్ బస్సు సేవలను ప్రారంభిస్తున్న ముత్తయ్య

జనగామ : జనగామ ఆర్టీసీ డిపోకు మరో రెండు డీలక్స్ బస్సులను కేటాయించినట్లు డిపో ఇన్‌చార్జి ముత్తయ్య తెలిపారు. గతంలో ఇచ్చిన నాలుగు సర్వీసులతో కలుపుకుని మొత్తం ఆరుకు పెరిగాయి. నూతన బస్సు సర్వీసులను ఆదివారం ముత్తయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. డీలక్స్ బస్సు సర్వీసులు జనగామ నుంచి ఉప్పల్‌కు నడిపిస్తున్నట్లు చెప్పారు.

వర్షం.. రైతుల హర్షం



రఘునాథపల్లి : మండలంలో ఆదివారం కురిసిన వర్షంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి చినుకుల వర్షానికి పత్తి విత్తనాలు విత్తుకోగా వానలు లేక కొంత విత్తనాలు మొలకెత్తగా, మరికొన్ని భూమిలోనే ఉన్నాయి. ఆదివారం మధ్యాహ్నం వర్షం కురవడంతో పంటలకు జీవం వచ్చింది. వాడిపోతున్న మొక్కలు వర్షానికి కళకళలాడుతున్నాయి.

విత్తనాలు వేసిన భూ బాధితులు

చిల్పూరు : మండలంలోని శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన నలభై మంది భూ బాధితులు ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీతో ఆదివారం వారి పంట పొలాల్లో విత్తనాలు వేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన 40 మంది పేదలకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కరికి ఎకరం భూమితో పాటు పట్టాదారు హక్కులను అందించింది. అయితే లబ్ధిదారులు జీవనోపాధి కోసం వలసలు వెళ్లగా, ఇది గమనించిన స్థానిక నాయకులు కొందరు వారి పేరు మీద ఉన్న పట్టాలను ఫోర్జరీలతో ఇతరులకు అమ్ముకున్నారు. ఇటీవల అసలు పట్టాదారులు తమ పొలాల్లోకి రాగా అక్రమంగా కొన్నవారు అడ్డుకున్నారు. దాంతో బాధితులు న్యాయం చేయాలంటూ అధికారుల వద్దకు వెళ్లినా ఫలితం లేదు. కాగా వారం క్రితం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మాలోత్ రాజు, పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రమేష్ ఆధ్వర్యంలో బాధితులు ఎంపీ కావ్యను, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిశారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి అక్రమ పట్టాలను రద్దు చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. దీంతో హర్షం వ్యక్తం చేస్తూ బాధితులు తమ పొలాల్లో విత్తనాలు వేసుకున్నారు.



విత్తనాలు వేసుకుంటున్న రైతులు

శ్యామప్రసాద్ ముఖర్జీకి నివాళి

నర్మెట : జనసంఘ్ వ్యవస్థాపకుడు డా.శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మేరకు పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా జమ్మూ కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ 1950లో ఆయన ఇచ్చిన పిలుపు ఏక్ దేశ్‌మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నినాదం దేశాన్ని తట్టి లేపిందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బైరగోని అంజనేయులు, మండల ఉపాధ్యక్షులు కొన్నె రాజు, జహంగీర్, సీనియర్ నాయకులు చెవుల రాజు, కార్యదర్శి మెతుకు సిద్దులు, బూత్ అధ్యక్షులు ముదిగొండ ప్రభాకర్, మాలోత్ నాగేష్, సుధాకర్, శివ, శ్రీధర్, రంగు మురళి తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

పాలకవర్గానికి సన్మానం

తరిగొప్పుల : మండలంలోని మరియపురంలో గల అగాపే బాప్టిస్టు చర్చ్ సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గాన్ని శాలువాలతో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ ఏనుగుల చిరంజీవి, మాజీ సర్పంచ్ బీరెడ్డి జార్జిరెడ్డి, ఉప సర్పంచ్ చాట్ల జోసఫ్, పంచాయతీ కార్యదర్శి అమనగంటి మహేందర్‌తో పాటు వార్డు సభ్యులను శాలువాతో సన్మానించి మెమోంటో అందజేశారు. ఐదేళ్ల పదవీ కాలంలో ప్రజలకు వెన్నుదన్నుగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడూ పరిష్కరిస్తూ సేవ చేశారని కొనియాడారు.



సన్మానిస్తున్న సంఘం సభ్యులు

డీసీపీని కలిసిన బంజారా ఐక్యవేదిక బృందం



జనగామ : జనగామ డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన రాజమహేంద్ర నాయక్‌ను ఆదివారం బంజారా జిల్లా ఐక్యవేదిక ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. డీసీపీని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు అజ్మీరా స్వామి నాయక్, భిక్షపతి నాయక్, మీట్యా నాయక్, కాలురం నాయక్, రవి నాయక్, శంకర్ నాయక్, మూర్తి, జితేందర్, కీమ్లా నాయక్, లక్ష్మణ్ నాయక్, ఉద్యోగ సంఘ నాయకులు కిషన్, హరిలాల్, వీర్య నాయక్, బిక్కు నాయక్, లాల్యా నాయక్, రవి, భీకోజీ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.